క్లుప్తంగా

విద్యార్థికి నగదు ప్రోత్సాహం



హర్షితను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం చందనపూర్ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న దాసరి హర్షితకు పాఠశాల ఉపాధ్యాయులు నగదు ప్రోత్సాహం అందజేశారు. గైడ్ టీచర్ సంపత్‌కుమార్ సహకారంతో హర్షిత తయారు చేసిన బహుళ ప్రయోజనకార శిరాస్త్రం అనే ప్రాజెక్ట్ అంతర్జాతీయ వైజ్ఞానిక సదస్సుకు ఎంపికైంది. ఈనెల 5 నుంచి 10 వరకు జపాన్‌లోని టోక్యో నగరంలో నిర్వహించనున్న అంతర్జాతీయ ప్రదర్శనలో హర్షిత పాల్గొని తన ప్రాజెక్ట్ ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కలసి రూ.38500లు నగదు అందజేసి అభినందించారు. హెచ్‌ఎం లక్ష్మి, పాఠశాల చైర్మన్ స్వప్న, టీచర్లు మహేశ్, స్వరూప, సుజాత, సారయ్య, కేశవులు, ప్రశాంత రాణి, నిర్మల, నరేందర్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆయిల్‌పాం సాగుపై అవగాహన

జూలపల్లి: మండలంలోని తేలుకుంట రైతువేదికలో బుధవారం పెద్దాపూర్, చీమలపేట, నాగులపల్లె గ్రామాల రైతులకు ఆయిల్‌పాం సాగుపై ఫీల్డ్ ఆఫీసర్ హరీశ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్‌పాం సాగుతో అధిక లాభాలు పొందవచ్చని, ప్రభుత్వం అన్నిరకాలుగా సబ్సిడీ అందజేస్తోందని వివరించారు. మొక్కలకు, డ్రిప్‌కు, పెంచేందుకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఉన్నాయని, అంతర పంటలతో ఆదాయం రెట్టింపు పొందవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈవో కిరణ్మయి, రైతులు తొగరు శ్రీనివాస్, తీగెల కనుకయ్య, అంజయ్య గుండు రామకృష్ణ, గడ్డం శ్రీనివాస్ పాల్గొన్నారు.

అన్నదానం గొప్పది

జ్యోతినగర్: అన్ని దానాల్లో గొప్పదానం అన్నదానమని రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు అన్నారు. బుధవారం ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్‌లో వాసవిమాత సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. రావికంటి ఈశ్వర్, సుద్దాల రమేశ్, సురేశ్, రవి, మహేశ్, వెంకటేశ్వర్లు, నల్లా అశోక్, సురేశ్ పాల్గొన్నారు.

సీఎం బహిరంగ సభకు తరలిరావాలి

ధర్మారం: ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో 2న గురువారం జరగనున్న సీఎం కేసీఆర్ బహిరంగ సభకు మండలంలోని ప్రతి గ్రామం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలిరావాలని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాసూరి శ్రీధర్ కోరారు. బీఆర్‌ఎస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. సర్పంచ్ పుస్కూరి జితేందర్‌రావు, సహకార సంఘాల ఫోరం జిల్లా అధ్యక్షుడు ముత్యాల బలరాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, వైస్ చైర్మన్ చొప్పరి చంద్రయ్య, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు పాకాల రాజయ్య, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మిట్ట తిరుపతి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్, తుమ్మల రాంబాబు, పార్టీ నాయకులు ఎం.శ్రీనివాస్, సల్వాజి మాధవరావు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రచారం చేయాలి

ధర్మారం: కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని బీజేపీ ధర్మపురి నియోజకవర్గ అభ్యర్థి సోగాల కుమార్ కోరారు. ధర్మారం మండల కేంద్రంలోని గౌతమిబుద్ధ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ యువతను పార్టీలోకి ఆహ్వానించాలని సూచించారు. నియోజకవర్గ కన్వీనర్ కస్తూరి సత్యం, జిల్లా ఉపాధ్యక్షుడు గాజుల మల్లేశం, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు మెడవేని శ్రీనివాస్, ఎన్నారై దాగేటి ఉదయ్‌యాదవ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సందనవేని లక్ష్మణ్, తీగుల్ల సతీశ్ రెడ్డి, పంజాల శ్రీనివాస్, కొత్తపేట సర్పంచ్ కొమ్ము రాంబాబు, బీజేవైఎం మండల అధ్యక్షుడు కొలిపాక మణికంఠ, పట్టణ అధ్యక్షుడు ఎల్లాల మహేందర్‌రెడ్డి, నాయకులు జంగిలి రాజయ్య, కొక్కుల బాలకృష్ణ, గుర్రం తిరుపతి, పాలమాకుల ఉపేందర్‌రెడ్డి, కనుకుట్ల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సంపత్‌రెడ్డి

యైటింక్లయిన్‌కాలనీ: కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఐరెడ్డి సంపత్‌రెడ్డిని నియమిస్తున్నట్లు బుధవారం మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ప్రకటించారు. ఈ మేరకు నియామకపత్రాన్ని అందజేశారు. కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

పదేళ్లలో ఎంతో అభివృద్ధి

- అదేం లేదు.. అంతా తిరోగమనమే
- అధికార, ప్రతిపక్ష పార్టీ నేతల మాటల యుద్ధం
- 'సాక్షి' మీడియా ఆధ్వర్యంలో పీపుల్స్ మేనిఫెస్టోపై డిబెట్

పెద్దపల్లిరూరల్: సీఎం కేసీఆర్ పదేళ్లకాలంలో ఎంతో అభివృద్ధి చేశారని బీఆర్‌ఎస్ నేతలు అన్నారు. అయితే బీఆర్‌ఎస్ పాలనలో పెద్దపల్లి జిల్లా కేంద్రంగా అవతరించిందని, అందుకు తగిన విధంగా అభివృద్ధి లేదని ప్రతిపక్ష పార్టీలు విమర్శించాయి. 'సాక్షి' మీడియా బుధవారం పెద్దపల్లిలోని ప్రభుత్వ ఐటీఐ ఆవరణలో ఏర్పాటు చేసిన 'పీపుల్స్ మేనిఫెస్టో' ఎన్నికలు–2023పై ఏర్పాటు చేసిన డిబెట్‌లో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, సుల్తానాబాద్ ఎంపీపీ బాలాజీరావుతో పాటు నాయకులు కొయ్యడ సతీశ్, కాశిపాక వాసు, వెన్నం రవీందర్, కొంకటి లింగమూర్తి పాల్గొన్నారు. కాంగ్రెస్ నుంచి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎలువాక రాజయ్య, టీపీసీసీ కార్యదర్శి బి.రమేశ్‌గౌడ్, సత్యనారాయణరెడ్డి, విజయ్‌సింగ్, సిరవేన స్వప్న, బీజేపీ నుంచి చిలారపు పర్వతాలు, తంగెడ రాజేశ్వర్‌రావు, కందుల శ్రీనివాస్, సమ్మయ్య, శ్రీనివాసరావు, బీఎస్పీ నుంచి రాజు, రియాజ్, రామిండ్ల శారద, సీపీఐ జిల్లా కార్యదర్శి సదానందం, సీపీఎం జిల్లా కార్యదర్శి ముత్యంరావు, జ్యోతి, సమాజ్‌వాది పార్టీ నుంచి మారం తిరుపతి, టీడీపీ నుంచి అక్కపాక తిరుపతి పాల్గొన్నారు.



సాక్షి డిబెట్‌లో పాల్గొన్న పలు పార్టీల నాయకులు

అభివృద్ధి చేసినం



బీఆర్‌ఎస్ పాలనతోనే పల్లెలు, పట్టణాలు ఎంతో అభివృద్ధి చెందాయి. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పక్కా ప్రణాళికతో రూ.వందల కోట్ల అభివృద్ధి పనులు చేపట్టి పూర్తిచేశారు. విపక్ష పార్టీల నేతలు కళ్లతో చూస్తే అభివృద్ధి పనులు కనిపిస్తాయి. ప్రజలు మళ్లీ బీఆర్‌ఎస్ పాలననే కోరుకుంటున్నరు.

– బాలాజీరావు, ఎంపీపీ, సుల్తానాబాద్

రోడ్లన్నీ అధ్వానం



ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి హయాంలో పెద్దపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి జాడే లేదు. ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో విఫలమయ్యారు. పట్టణాల్లో ఒక్కటి, రెండు తప్ప మిగతా ప్రాంతాల్లో రోడ్లన్నీ అధ్వానంగానే ఉన్నాయి.

– రాజయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్

శాశ్వత పనులు మావే



వాజ్‌పేయి ప్రభుత్వం అందించిన పీఎంజీఎస్‌వై నిధులతోనే రోడ్లు, పెద్దపల్లి–మంథని ఫ్లైఓవర్ వంతెన పూర్తయింది. ఇప్పుడు పెద్దపల్లి–కూనారం రోడ్డులో పనులు పురోగతిలో ఉన్నాయి. బీఆర్‌ఎస్ పాలనంతా అవినీతిమయమే తప్ప అభివృద్ధి ఎక్కడా కనిపిస్తలేదు.

– పర్వతాలు, బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు

పేదలపై భారం మోపిండ్రు



బీజేపీ, బీఆర్‌ఎస్ పాలకులకు అధికారం దక్కించుకోవాలన్న తపనే తప్ప, బడుగు, బలహీనవర్గాలకు మేలు చేయాలనే ఆలోచనే లేదు. పేదలపై విపరీతమైన ఆర్థికభారాన్ని మోపారు. పాలకుల వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యం చేస్తున్నం.

– గొట్టె రాజు, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు

పేరుకే ఆస్పత్రులు



పాలకులు మహిళల సంక్షేమాన్ని విస్మరిస్తున్నారు. పేదలకు కనీస ఆరోగ్యసేవలు అందించడంలో విఫలమయ్యారు. పేరుకే ఆసుపత్రులున్నాయి తప్ప ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎలాంటి సేవలందడం లేదు. కార్మికుల సంక్షేమంపై దృష్టిసారించడం లేదు.

– జి.జ్యోతి, సీఐటీయూ నాయకురాలు

బైపాస్ రోడ్డేది?



జిల్లాలో సమకూరే డీఎంఎఫ్‌టీ నిధులను ఇక్కడ ఖర్చు చేయడం లేదు. జిల్లాగా అవతరించిన పెద్దపల్లికి బైపాస్ రోడ్డు అవసరమెంతో ఉంది. అయినా పనులు చేపట్టడ లేదు. ప్రస్తుతం అధికారంలో ఉన్న పాలకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించడం లేదు.

– సదానందం, సీపీఐ జిల్లా కార్యదర్శి

కమీషన్ల కోసం పనులు



పెద్దపల్లి ప్రాంతంలో తాగునీటి సమస్య తీర్చేందుకు బొంపల్లి గుట్టపై నీటిపథకాన్ని నిర్మించిన ఘనత మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ గీట్ల ముకుందరెడ్డిదే. బీఆర్‌ఎస్ పాలకులు కమీషన్ల కోసమే రోడ్లు తవ్వి కొత్తగా పైప్‌లైన్ వేసింద్రు. సమస్యలన్నీ అలాగే ఉన్నాయి.

– బి.రమేశ్‌గౌడ్, టీపీసీసీ కార్యదర్శి

ఇంటింటికీ తాగునీరు



ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ తాగునీరందించిన ఘనత ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిదే. బొంపల్లి వద్ద శుద్ధ జల కేంద్రం ఏర్పాటు చేసి అక్కడి నుంచే నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు నీటిసరఫరా చేయిస్తున్నం.

– ఉప్పు రాజ్‌కుమార్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు

అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యం



ప్రచారం చేస్తున్న ప్రశాంత్‌రెడ్డి

జూలపల్లి: అభివృద్ధే ధ్యేయంగా అన్నివర్గాలకు సంక్షేమ ఫలాలు అందజేసిన బీఆర్‌ఎస్ కారు గుర్తుకు ఓటు వేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కుమారుడు, ట్రినిటీ విద్యాసంస్థల అధినేత దాసరి ప్రశాంత్‌రెడ్డి కోరారు. మండలంలోని కాచాపూర్‌లో తండ్రికి మద్దతుగా కరపత్రాలు పంచుతూ స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. పెద్దాపూర్‌లో కారుగుర్తుకు ఓటు వేయాలని గ్రామశాఖ నాయకులు ప్రచారం చేశారు. ప్రచారంలో మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు కంది చొక్కారెడ్డి, గండు భగవంతరావ్, అడప లక్ష్మన్, రాంగోపాల్‌రెడ్డి, పూరెల్ల గంగయ్య, తొగరు శ్రీనివాస్, కొండపల్లి కృష్ణమూర్తి, గడ్డమీది శ్రీనివాస్, కల్లెపల్లి స్వామి, మహేశ్, మాజీ సర్పంచ్ సత్యసాగర్, ఉపసర్పంచ్ అంజయ్య ఉన్నారు.

రైతుబీమాతో ధీమా



ప్రచారం చేస్తున్న దాసరి పుష్పలత

సుల్తానాబాద్: సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న రైతు బీమా ప్రతి రైతు కుటుంబానికి రూ.5లక్షల బీమాతో ధీమాగా ఉండవచ్చని ఎమ్మెల్యే సతీమణి దాసరి పుష్పలత అన్నారు. పట్టణంలోని పూసాలలో బుధవారం ఇంటింటా తిరుగుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత, కౌన్సిలర్లు శ్రీనివాస్, మమత పాల్గొన్నారు.

యాచకులకు దుప్పట్ల పంపిణీ

సుల్తానాబాద్: పట్టణంలో పలువురు యాచకులు, అనాథలకు యువ సంకల్ప ఫౌండేషన్ చైర్మన్ తుమ్మ రాజ్‌కుమార్ బుధవారం దుప్పట్లు అందజేశారు. కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ సభ్యులు తుమ్మ నిశాంత్, వెంకటేశ్, ఆషాడపు క్రాంతి, నాగమల్ల ప్రశాంత్, రమేశ్ ఉన్నారు.

ఓటు నమోదు శాతం పెంచాలి

జ్యోతినగర్: రామగుండం నియోజకవర్గ పరిధిలో ఓటునమోదు శాతం పెంచడానికి జిల్లా అదనపు కలెక్టర్, రామగుండం నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ అరుణశ్రీ ఆదేశాల మేరకు స్వీప్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఓటరు అవగాహన చైతన్య కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బుధవారం ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీలోని దుర్గయ్యపల్లె ప్రభుత్వ హైస్కూల్‌లో ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్వీప్ నోడల్ అధికారి స్వరూపరాణి, మీడియా, కమ్యూనికేషన్ నోడల్ అధికారి బి.రజనీ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని, నియోజకవర్గంలో ఓటరు నమోదు శాతాన్ని పెంచాలని కోరారు. ఈ సందర్భంగా చైతన్య రథం, కళాజాత బృందం కళాకారులు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో మెప్మా, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు లతా మోహన్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి

రామగుండం: భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఓటరూ వినియోగించుకోవాలని రిటర్నింగ్ ఆఫీసర్ గండ్ల స్వరూపరాణి కోరారు. ఈ మేరకు బుధవారం అంతర్గాం మండల కేంద్రంలో ఓటుహక్కు వినియోగంపై ఓటర్లకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గ పరిధిలోని అంతర్గాం మండలంలో ఓటింగ్ శాతం తక్కువగా అవుతుందని, స్థానికంగా లేని కుటుంబసభ్యులు సైతం పోలింగ్ రోజు వచ్చి ఓటుహక్కును వినియోగించుకునేలా తల్లిదండ్రులు తమ బాధ్యతగా గుర్తించాలన్నారు.



అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

సొంతగూటికి మాజీ జెడ్పీటీసీ దంపతులు

రామగిరి: మండలంలోని నాగెపల్లికి చెందిన ఉమ్మడి కమాన్‌పూర్ మాజీ జెడ్పీటీసీ ఎల్లె శశిరేఖ రామ్మూర్తి దంపతులు కాంగ్రెస్‌లో చేరారు. సెప్టెంబర్ 15న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరగా బుధవారం మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి శ్రీధర్‌బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతియాదవ్, మండల అధ్యక్షుడు రొడ్డ బాపు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బండారి సదానందం, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, నాయకులు కొరుకొప్పుల తులసీరాంగౌడ్, వనం రాంచందర్‌రావు, ఏగోలపు శ్రీనివాస్, చిందం మహేశ్, కొప్పుల గణపతి, తీగల సమ్మయ్య, దాసరి శివ పాల్గొన్నారు.

అడవిశ్రీరాంపూర్‌కు చెందిన కళాకారులు

ముత్తారం: మండలంలోని అడవిశ్రీరాంపూర్‌కు చెందిన బీఆర్‌ఎస్ నియోజకవర్గ కళాకారుల సంఘం ఉపాధ్యక్షుడు, దివంగత సినీ గాయకుడు గోస్కుల కొమురయ్య తనయుడు గోస్కుల రమేశ్ కాంగ్రెస్ చేరారు. ఆయనతో పాటు నాయకులు సట్ల సతీశ్, బర్ల శివతో పాటు పలువురు కాటారంలో మంథని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, కాంగ్రెస్ మేనిఫెస్టో చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో మంగళవార రాత్రి పార్టీలో చేరారు. వారికి శ్రీధర్‌బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, నాయకులు మద్దెల రాజయ్య, వజీద్‌పాషా, అనవేన తిరుపతి, లక్కం ప్రభాకర్, గట్టు సదయ్య, మూగరవీందర్, కలవేన సదయ్య ఉన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న శ్రీధర్‌బాబు

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

మంథని: మంథని మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుంచి బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీల నుంచి బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. మంథని మున్సిపాలిటీ పరిధిలోని శ్రీపాదకాలనీకి చెందిన 20 మంది, మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన 10 మంది యువకులు పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కండువా కప్పి ఆహ్వానించారు.

ఉద్యమ నాయకుడి గెలుపుకోసం మేము సైతం



ప్రచారం చేస్తున్న ఉద్యమ నాయకులు

జ్యోతినగర్: ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమనాయకుడు కోరుకంటి చందర్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు తమవంతుగా మేము సైతం అంటూ ఉద్యమ నాయకులు ప్రచారం ప్రారంభించారు. బుధవారం ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీలోని చిలుకలయ్య ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్, నాయకులు పొన్నం విజయ్, దుర్గాప్రసాద్, వీరాలాల్, ఈదునూరి వంకర్, పర్వతాలు, మల్లేశ్, వంశీ, ధరణి పోచం పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఇంటింటా ప్రచారం

కమాన్‌పూర్: బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేస్తున్నారు.

ముత్తారంలో..

ముత్తారం: మండలంలోని అడవిశ్రీరాంపూర్‌లో బుధవారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్‌ను గెలిపించాలని కోరారు. సింగిల్‌విండో మాజీ చైర్మన్ పోతిపెద్ది రమణరెడ్డి, నాయకులు నిమ్మతి రమేశ్, భూపెల్లి మొగిలి, దుబాసి శ్రీనివాస్, బర్ల రూపేష్, నాంసాని సమ్మయ్య, మల్యాల శంకర్ ఉన్నారు.

బీజేపీ దళితమోర్చా అధికార ప్రతినిధి పదవికి రాజీనామా

ధర్మారం: మండల కేంద్రానికి చెందిన బీజేపీ దళిత మోర్చా అధికార ప్రతినిధి కాడే సూర్యనారాయణ పార్టీ పదవికి రాజీనామా చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు బాషాకు లేఖ పంపారు. బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ ఎంపీ వివేక్ బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. వివేక్‌కు మద్దతుగా సూర్యనారాయణ బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

రాష్ట్ర రూపురేఖలు మారిపోయాయి

పెద్దపల్లిరూరల్: కాంగ్రెస్ అధికారంలో ఉండి చేసిందేమీ లేదని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. భోజన్నపేట, పెద్దకల్వల, నిట్టూరులో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్ర రూపురేఖలు మారిపోయాయన్నారు. బీఆర్‌ఎస్‌కే ఓటేయాలని అభ్యర్థించారు. ఈశ్వర్, రాములు, మల్లేశ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు 'దళితబంధు' సెగ

నిట్టూరులో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని దళితకాలనీవాసులు ప్రశ్నించారు. అర్హులైన తమకు దళితబంధు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. దీంతో స్థానికంగా ఉన్న బీఆర్‌ఎస్ నేతలు వారికి అడ్డుతగలడంతో తోపులాట మొదలైంది. పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు.

పలువురి చేరిక..

వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీపీ బాలాజీరావు, మార్కెట్ చైర్మన్ మౌనిక, మహిపాల్ రెడ్డి, కుమార్, అనంతరెడ్డి ఉన్నారు.



భోజన్నపేటలో ఎమ్మెల్యేకు సత్కారం

జంగ్ తెలంగాణ

బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు

జూలపల్లి: వడ్కాపూర్‌కు చెందిన మహిళలు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ నేత పుల్లూరి శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. దాసరి మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. దేశంలోనే రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. పౌర సరఫరాల సంస్థ చైర్మన్ రవీ ందర్‌సింగ్, సీనియర్ నా యకులు సి.సత్యనారాయణరెడ్డి, వేముల రామ్మూర్తి, రమాదేవి, రమేశ్, సర్పంచులు తిరుపతి, ఎంపీటీసీలు కత్తెర్ల శ్రీనివాస్, తమ్మడవేని మల్లేశ్‌యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేయాలి

ఎలిగేడు: కాంగ్రెస్ విజయం కోసం కృషి చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పెద్దపల్లి అసెంబ్లీ అభ్యర్థి చింతకుంట విజయరమణారావు అన్నారు. కోరారు. మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, ఓదెల మండలం కనగర్తి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం మండలంలోని శివపల్లిలో విజయరమణారావు స్వగృహంలో కాంగ్రెస్‌లో చేరారు. మినుపాల ప్రకాష్‌రావు, సామ రాజేశ్వర్‌రెడ్డి, బుర్రల సత్యనారాయణరెడ్డి, అర్షనపల్లి వెంకటేశ్వర్‌రావు, సింగిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, సంతోష్‌రావు, రాజయ్య, రమేశ్, వెంకటేశ్వర్‌రావు, శ్రీనివాసరెడ్డి , సంతోష్ ఎండీ.రఫీక్, మూబిన్, ఫారిద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

సుల్తానాబాద్: పట్టణంలోని సుగ్లాంపల్లిలో బుధవారం పలువురు కాంగ్రెస్‌లో చేరారు. సంతోష్‌రావు, శేఖర్ పటేల్ పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న విజయరమణారావు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలంలోని రాంపల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్‌రావు, సర్పంచ్ శ్రీలేఖ, ఉపసర్పంచ్ తిరుపతి, వార్డుసభ్యులు, నాయకులు బీఆర్‌ఎస్‌ను వీడి బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. తుర్కలమద్దికుంటకు చెందిన పలువురు నాయకులు కూడా కాంగ్రెస్‌లో చేరారు.

సంకష్ట చతుర్దశి వేడుకలు

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని శ్రీలక్ష్మీగణపతి ఆలయంలో బుధవారం సంకష్టహర చతుర్దశి సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమయజ్ఞం నిర్వహించారు.

సుల్తానాబాద్: పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయం, సాంబశివాలయం, శివాలయంలో సంకటహర చతుర్థి సందర్భంగా పూజలు చేశారు.

సంక్షిప్త వార్తలు

కోరుకంటి గెలుపుకోసం పూజలు

పాలకుర్తి: మండలంలోని వేంనూర్ గ్రామ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం బీఆర్‌ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో రామగుండం ఎమ్మెల్యేగా కోరుకంటి చందర్ మరోసారి గెలవాలని, కేసీఆర్ మూడోసారి సీఎంగా ప్రమాణ శ్రీకారం చేయాలని స్వామివారికి ముడుపు కట్టారు. అనంతరం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉప సర్పంచ్ బట్టు పరమేశ్వరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పత్తిలో పంటకోత ప్రయోగం

పాలకుర్తి: మండలంలోని కన్నాల, బామ్లానాయక్ తండా గ్రామాల్లో మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం పత్తిలో పంటకోత ప్రయోగం నిర్వహించారు. ఈ సందర్భంగా 10మీటర్ల విస్తీర్ణంలో పత్తిని సేకరించి దిగుబడి ఎంత వస్తుందనే అంచనా వేసి గణాంకశాఖ వారికి వివరాలు అందజేస్తామని మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి శశిధర్ తెలిపారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ

కమాన్‌పూర్: మండలంలోని సిద్దిపల్లె గ్రామపంచాయతీ శాలపల్లి వద్ద ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న శివాజీ విగ్రహం ఏర్పాటు కోసం బుధవారం సర్పంచ్ తాటికొండ శంకర్ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో బిల్లా శంకరయ్య, కుందారపు సత్యనారాయణ, ప్రశాంత్, మాటేటి కుమార్, సందీప్, గన్నేవరపు రవి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గెలుపుకోసం కృషి చేయాలి



మాట్లాడుతున్న మూల విజయారెడ్డి

రామగుండం: బీఆర్‌ఎస్ రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్‌ను గెలిపించేందుకు మహిళలు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల విజయారెడ్డి కోరారు. పట్టణంలోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం పట్టణ పరిధిలోని 1, 20, 21, 22వ డివిజన్ల కార్పొరేటర్లు, ముఖ్య మహిళా కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పార్టీ గెలుపు కోసం అందరూ పనిచేయాలని సూచించారు. బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా మహిళా కమిటీ అధ్యక్షురాలు షాహెదా, కార్పొరేటర్లు కౌశిక లత, సతీశ్‌కుమార్, బొడ్డుపల్లి సరిత, సంపంగి కనకలక్ష్మి, ఉప్పరి లక్ష్మణ్, శివరాత్రి గంగాధర్, సిరంశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.